సాక్షి ప్రకాశం

సోమవారం ၊ 1 ၊ జనవరి ၊ 2024

I



అన్నదాతకు అగ్రపీఠం

రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతకు అగ్రపీఠం వేసింది. వ్యవసాయానికి కావాల్సిన సకలం సమకూర్చి 2023 ఏడాదిలో భారీగా లబ్ధిచేకూర్చింది.

- IIలో..



సాగర సమరానికి సై

సముద్రంలో చేపల వేటలో సోనా బోట్లతో కడలూరు మత్స్యకారుల ఆగడాలకు చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపట్టింది.

- IIలో..

వాతావరణం

గరిష్టం/కనిష్టం 30/20

ఉదయం పొగ మంచు ఎక్కువగా ఉంటుంది. ఆకాశం పాక్షికంగా మేఘావృతమై ఉంటుంది. చల్లని గాలులు వీస్తాయి.





ఒంగోలు నగరంలో రాత్రి యువత కేరింతలు

అంబరాన ఆనందం

జనమంటే దేశం.. ప్రపంచంతో మమేకం

నవ్వుతూ.. ఆనందంగా గడిచే జీవితం

వర్రీలు వచ్చినా.. లైట్‌గా తీసుకుంటూ

రివ్వున ఎగిరే పతంగులా ఖుషీగా ఉండాలి

ఒంటరిగా కాకుండా సమాజంతో కలవాలి

కటిక పేదరికం కూడా బుద్ధి బలం ఉంటే పరారే..

శుభోదయం వేడుకగా ఉండాలి

భాగ్యాలు అందరికీ చేరాలి

కాంక్షలు మంచిగా ఉండాలి..

విలువలు తెలియాలి

సాక్షి పాఠకులకు హ్యాపీ న్యూ ఇయర్



ఫొటోలు: సాక్షి, ఒంగోలు

ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు

- ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని



ఒంగోలు: జిల్లా ప్రజలందరికీ ఒంగోలు ఎమ్మెల్యే, మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రజలంతా ఘనంగా వేడుకలు జరుపుకోవాలని, సుఖసంతోషాలతో జీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నట్లు చెప్పారు. వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, అధికారులు, కర్షకులు, కార్మికులు, ఉద్యోగ ఉపాధ్యాయులకు బాలినేని నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

ప్రముఖుల శుభాకాంక్షలు

ఒంగోలు: జిల్లా ప్రజలకు పలువురు ప్రముఖులు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. వైఎస్సార్ సీపీ ఉత్తరాంధ్ర కో ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి, ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి, జెడ్పీ చైర్‌పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు జంకె వెంకటరెడ్డి, మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ నాయకుడు శిద్దా రాఘవరావు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యుడు శిద్దా సుధీర్‌కుమార్, కలెక్టర్ దినేష్‌కుమార్, జేసీ శ్రీనివాసులు, డీఆర్వో శ్రీలత తదితరులు ప్రజలకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.



లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్లు, ప్రజాప్రతినిధులు (ఫైల్)

తెలవారక ముందే పండుగొచ్చె...

ప్రతి నెలా ఒకటో తేదీ తెల్లవారుజాము నుంచే వలంటీర్లు గుడ్ మార్నింగ్ అంటూ పింఛన్ అందజేసి లబ్ధిదారుల మోముల్లో చిరునవ్వులు చిందిస్తున్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం ఏటా పింఛన్ పెంచుతూ వస్తున్నారు సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి. ప్రస్తుతం రూ.3,000కు పెంచి ఎందరో అభాగ్యులకు కొత్త సంవత్సరం వైఎస్సార్ పింఛన్ కానుక అందించనున్నారు. జిల్లాలో ఇప్పటి వరకూ మొత్తం 2,94,408 మందికి పింఛన్ ఇస్తుండగా, 8 కేటగిరీలకు చెందిన 2,48,298 మందికి నేటి నుంచి రూ.3 వేలకు పెంచనున్నారు. ఈ నెల నుంచి కొత్తగా 3,731 మందికి పింఛన్ ఇవ్వనున్నారు. 1 నుంచి 8వ తేదీ వరకు జిల్లాలో పింఛన్ల పెంపు ఉత్సవాలు నిర్వహించనున్నారు.

- నేటి నుంచి రూ.3,000 పింఛన్
- ఇచ్చిన మాట నెరవేర్చిన సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి
- ఠంచన్‌గా ప్రతినెలా ఒకటో తేదీ పంపిణీ
- జిల్లాలో మొత్తం 2,94,408 మంది లబ్ధిదారులు
- వారిలో 8 కేటగిరీలకు చెందిన 2,48,298 మందికి రూ.3 వేలకు పెరగనున్న పింఛన్
- కొత్తగా 3,731 మందికి లబ్ధి

ఒంగోలు టౌన్/కనిగిరి రూరల్: సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎంతో ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నవరత్నాల పథకాల్లో వైఎస్సార్ పెన్షన్ కానుక ఒకటి. దారిద్ర రేఖకు దిగువనున్న అవ్వాతాతలు, వితంతువులు, ఒంటరి మహిళలు, దివ్యాంగులు, మత్స్యకారులు, గీతకార్మికులు, చేనేత కార్మికులు, చర్మకారులు, దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులు.. ఇలా అనేక మంది అభాగ్యులకు ప్రభుత్వం పింఛన్ అందజేస్తోంది.

రూ.1,000 నుంచి రూ.3,000 వరకు...

చంద్రబాబు పాలనలో కేవలం రూ.1,000 పింఛన్ ఇచ్చారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాదయాత్ర చేసినప్పుడు అవ్వాతాతలు, నిరుపేద మధ్యతరగతి ప్రజల అవస్థలు చూసి చలించిపోయారు. అధికారంలోకి వచ్చాక పింఛన్ రూ.2,000 ఇస్తానని ప్రకటించారు. బెంబేలెత్తిపోయిన నాటి ముఖ్యమంత్రి చంద్రబాబు.. వెంటనే రూ.2,000 పింఛన్ ఇవ్వడం మొదలుపెట్టారు. ఇచ్చిన మాట నెరవేరుస్తూ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి దశలవారీగా పింఛన్ పెంచుతూ వచ్చారు. 2019లో తొలివిడతగా రూ.2,250కి పింఛన్ పెంచారు. 2022లో రూ.2,500, 2023లో రూ.2,750కి పెంచారు. తాజాగా మరో రూ.250 పెంచి రూ.3,000 ఇవ్వనున్నారు.

జిల్లాలో లబ్ధి ఇలా...

ప్రస్తుతం జిల్లాలో అన్ని రకాల పింఛన్లు కలిపి మొత్తం 2,94,408 మంది లబ్ధిదారులకు సుమారు రూ.80,96,22,000 నగదును ప్రతి నెలా అందిస్తున్నారు. వారిలో 8 కేటగిరీలకు చెందిన 2,48,298 మందికి ఈ నెల నుంచి రూ.3 వేలకు పెంచి పింఛన్ ఇవ్వనున్నారు. ఆయా కేటగిరీల్లో వృద్ధాప్య, వితంతు, చేనేత, మత్స్యకారులు, గీత కార్మికులు, ఒంటరి మహిళలు, చర్మకారులు, ఎయిడ్స్ బాధితులు ఉన్నారు. వీరికి ఇప్పటి వరకు రూ.2,750 చొప్పున ప్రతినెలా మొత్తం రూ.68,28,19,500 పింఛన్ నగదు ఇస్తుండగా, ఈ నెల నుంచి రూ.3 వేలకు పెంచడంతో ఆ మొత్తం రూ.74,48,94,000 కోట్లు కానుంది. అంటే, నాలుగో విడత పెంచిన పింఛన్‌తో జిల్లాలో రూ 6.20 కోట్ల అదనపు చెల్లింపులు జరగనున్నాయి.

కొత్త పింఛన్లు 3,731...

జిల్లాలో 3,731 కొత్త పింఛన్లు మంజూరయ్యాయి. ఓఏపీ పింఛన్‌లు 1,621, విడో పింఛన్లు 1,247, ఒంటరి మహిళా పింఛన్లు 6, దివ్యాంగుల పింఛన్లు 857 ఉన్నాయి. మొత్తం 18 రకాల పింఛన్ లబ్ధిదారులు 29,7415 మంది కానున్నారు. వారికి ప్రతి నెలా రూ.88,97,69,500 పంపిణీ చేయనున్నారు. కొత్త పింఛన్ల మంజూరు ప్రక్రియ నిరంతరం కొనసాగుతోంది. ఏటా రెండు సార్లు కొత్త పింఛన్లు మంజూరు చేస్తున్నారు. అర్హులైన లబ్ధిదారులకు అన్యాయం జరగకుండా అధికారులు తగిన చర్యలు తీసుకుంటున్నారు. సచివాలయ సిబ్బంది, వలంటీర్ల ద్వారా లబ్ధిదారుల ఎంపిక జరుగుతోంది.

1 నుంచి 8వ తేదీ వరకు ఉత్సవాలు...

పింఛన్ నగదు పెంచిన సందర్భంగా ఈ నెల 1 నుంచి 8వ తేదీ వరకు పింఛన్ ఉత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ వారోత్సవాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, నాయకులు హాజరవుతారు. నియోజకవర్గాల శాసన సభ్యులు నిర్ణయించిన తేదీల మేరకు పంపిణీ జరుగుతుంది. ఏ రోజు ఏ మండలంలో, ఏ మున్సిపాలిటీలో పింఛన్ల పంపిణీ జరుగుతుందనేది అధికారులు స్పష్టంగా లబ్ధిదారులకు తెలియజేయాల్సి ఉంది.


గత ప్రభుత్వానికి.. నేటి ప్రభుత్వానికి తేడా ఇదే..

2014 నుంచి 2019 వరకు చంద్రబాబు పాలనలో అవ్వతాతలు, వితంతువులు, దివ్యాంగులు పింఛన్ కోసం కార్యాలయాల చుట్టూ తిరిగాల్సిన పరిస్థితి. ఎన్నో ఇబ్బందులు పడుతూ ఏళ్ల తరబడి కాళ్లరిగేలా తిరిగినా కనికరించే వారు కాదు. రెండేళ్లకోసారి నియోజకవర్గానికి 200 లేదా 300 పింఛన్లు మంజూరు చేసే వాళ్లు. వాటిని టీడీపీ జన్మభూమి కమిటీలు సిఫార్సు చేసిన వారికి, పచ్చ చొక్కాలు వేసుకున్న కార్యకర్తలకు, లేదా లంచం ఇచ్చిన వారికి ఇచ్చే వాళ్లు. పింఛన్ నగదు కోసం లబ్ధిదారులు రోజూ కార్యాలయాల చుట్టూ కాళ్లరిగేలా ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేది. ఎండల్లో పంచల్లో, చెట్ల కింద కూర్చుని ఉసూరుమంటూ పడిగాపులు కాయాల్సిన దుస్థితి. నేడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో పింఛన్ల మంజూరుకు లబ్ధిదారులు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పని లేదు. అర్హత ఉంటే చాలు.. నేరుగా గ్రామ, వార్డు వలంటీర్లే దరఖాస్తులు పూర్తి చేసి మరీ సచివాలయంలో అందజేస్తారు. ప్రభుత్వ పరిశీలన తర్వాత వాస్తవ అర్హులకు పింఛన్లు మంజూరు చేసి పత్రాన్ని, పింఛన్ నగదును నేరుగా ఇంటికే తెచ్చి ఇస్తున్నారు.



లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేస్తున్న వలంటీర్లు, ప్రజాప్రతినిధులు (ఫైల్)

తొలిరోజే 80 శాతానికిపైగా పంపిణీ



వైఎస్సార్ పింఛన్ కానుక నగదును ప్రతి నెలా 1 నుంచి 5వ తేదీ వరకు పంపిణీ చేయాల్సి ఉంటుంది. కానీ, ప్రతినెలా తొలిరోజే సుమారు 80 శాతానికిపైగా పింఛన్ల పంపిణీ పూర్తవుతుంది. ఇప్పటి వరకు రూ.2,750 ఇచ్చిన పింఛన్‌ను జనవరి నుంచి రూ.3,000 ఇవ్వడం జరుగుతుంది. 3వ తేదీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కాకినాడలో ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్నప్పటికీ అవ్వాతాతలకు ఎలాంటి ఇబ్బంది కలగకూడదనే ఉద్దేశంతో జనవరి ఒకటో తేదీ నుంచే పింఛన్లు పంపిణీ చేస్తాం. – తేళ్ల రవికుమార్, ప్రాజెక్టు డైరెక్టర్, డీఆర్‌డీఏ

ప్రజలంతా ఆయురారోగ్యాలతో జీవించాలి : మంత్రి సురేష్



సింగరాయకొండ: నూతన సంవత్సరంలో ప్రజలంతా ఆయురారోగ్యాలు, పాడిపంటలు, సుఖసంతోషాలతో జీవించాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖామంత్రి, వైఎస్సార్ సీపీ కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి డాక్టర్ ఆదిమూలపు సురేష్ ఆకాంక్షించారు. అందరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

కొత్త ఏడాదిలో సకల శుభాలు కలగాలి : మంత్రి నాగార్జున



ఒంగోలు: నూతన సంవత్సరంలో ప్రజలకు సకల శుభాలు కలగాలని ఆకాంక్షిస్తున్నట్లు జిల్లా ఇన్‌చార్జి మంత్రి మేరుగు నాగార్జున తెలిపారు. సంతనూతలపాడు నియోజకవర్గంలోని ప్రతిఒక్కరికీ నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

అన్నదాతకు అగ్రపీఠం

వ్యవసాయాన్ని పండగ చేయడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతులకు అండగా నిలుస్తున్నారు. విత్తు నుంచి పంట విక్రయాల వరకూ చేయూతనిస్తున్నారు. విపత్తుల సమయంలోనూ రైతులకు అండగా గాయం మానేలా సాయం చేస్తూ వారి సంక్షేమానికి కృషి చేస్తున్నారు. రైతు భరోసా, ఆర్‌బీకేలు, ఇన్‌పుట్ సబ్సిడీ, సబ్సిడీపై విత్తనాలు ఇలా రైతులకు అన్ని విధాలా ప్రభుత్వం అండగా ఉంటుంది.


రైతులకు సూచనలిస్తున్న ఆత్మ అధికారులు


మార్క్‌ఫెడ్ ద్వారా ధాన్యాన్ని కొనుగోలు చేసి లారీల్లో తరలింపు

- రైతులకు అండగా వైఎస్సార్ సీపీ ప్రభుత్వం
- సాగును ప్రోత్సహించేందుకు రైతు భరోసా
- 2023లో రెండు విడతల్లో 5,85,029 మంది రైతులకు రూ. 339.46 కోట్లు అందజేత
- 341 మంది రైతులకు రూ. 34.78 లక్షల ఇన్‌పుట్ సబ్సిడీ అందజేత
- 3967 మంది రైతులకు రూ.142.97 లక్షల విలువైన సబ్సిడీ విత్తనాల అందజేత
- ఉచిత పంటల బీమా ద్వారా రబీలో నష్టపోయిన 73,351 మంది రైతులకు రూ.181.02 కోట్లు అందజేత
- 2023 రౌండప్ వ్యవసాయం

ఒంగోలు సెంట్రల్: జిల్లాలో 2023 సంవత్సరం వ్యవసాయ రంగానికి మిశ్రమ ఫలితాన్నిచ్చింది. ఖరీఫ్‌లో వర్షపాతం తక్కువగా నమోదు కాగా రబీ ప్రారంభంలో తుఫాన్ ప్రభావంతో లోటు వర్షపాతం తీరేలా వర్షాలు కురవటంతో రైతులు సాగు వైపు మొగ్గుచూపారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ– క్రాప్ నమోదు చేసి విత్తనం నుంచి పంట ఉత్పత్తుల కొనుగోలు వరకు ప్రభుత్వం రైతులకు చేదోడువాదోడుగా ఉండి వ్యవసాయాన్ని పండుగ చేసింది. సాగు చేసిన ప్రతి పంటకు మద్దతు ధర దక్కడంతో పంటల సాగు విస్తీర్ణం ఏటేటా పెరుగుతోంది.

రైతు భరోసాతో ధీమా..

రైతన్నలకు అండగా ఉండేందుకు ఏటా ప్రభుత్వం వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్‌తో అదుకుంటోంది. ఈ ఏడాది మేలో 2,84,113 మంది రైతులకు రూ.213.08 కోట్లను, కౌలు రైతులు 5802 మందికి రూ.4.35 కోట్లను మొదటి విడతగా రైతు భరోసా అందించింది. రెండో విడతలో నవంబర్ 7న 2,95,114 మంది రైతులకు రూ.122.03 కోట్లను చెల్లించారు. పంట నష్టపోయిన 341 మంది రైతులకు రూ.34.78 లక్షల ఇన్‌ఫుట్ సబ్సిడీ అందించారు. 3967 మంది రైతులకు రూ.142.97 లక్షల విలువైన సబ్సిడీ విత్తనాలు అందించారు. గ్రామీణ విత్తనోత్పత్తి పథకం ద్వారా 150 మంది రైతులకు రూ.4.88 లక్షల సబ్సిడీ అందించారు. 11250 మంది రైతులకు సంబంధించిన భూములకు భూ ఆరోగ్య కార్డులు అందజేశారు. ఉచిత పంటల బీమా ద్వారా గత రబీలో నష్టపోయిన 73,351 మంది రైతులకు రూ.181.02 కోట్లు చెల్లించారు. మార్క్‌ఫెడ్ ద్వారా 646 మంది రైతులకు చెందిన 3743.600 మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని రూ.7.70 కోట్లకు కొనుగోలు చేసి మద్దతు ధర వచ్చేలా కృషి చేశారు.

వరికి మంచి డిమాండ్ వచ్చింది



2023లో ఖరీఫ్, రబీలో పండిన వరి ధాన్యానికి మంచి డిమాండ్ వచ్చింది. కల్లాలోనే అధికారులు కొనుగోలు చేసి మద్దతు ధర ఇస్తుండటంతో సంతోషంగా ఉంది. 3 ఎకరాల్లో సాగు చేయగా మంచి దిగుబడి వచ్చింది.

– సుబ్బారాయుడు, రైతు.

రైతులకు అన్ని వేళలా అండగా



2023లో వ్యవసాయంలో మిశ్రమ ఫలితాలు వచ్చాయి. అతివృష్టి, అనావృష్టిలతో రైతులకు కొంత మేర ఇబ్బంది పడ్డారు. కానీ ప్రభుత్వం అన్ని సమయంలోనూ రైతులకు అండగా నిలిచింది. ఆర్‌బీకేలు రైతుల సంక్షేమంలో నిత్యం పనిచేస్తున్నాయి.

– ఎస్ శ్రీనివాసరావు, జేడీఏ, ఒంగోలు

సీఎం వైఎస్ జగన్ పాలనతో రైతులకు పండుగ:



ముఖ్యమంత్రి వైఎస్‌జగన్‌మోహన్‌రెడ్డి పాలనలో రైతులు గిట్టుబాటు ధరలతో వ్యవసాయం పండుగలా చేశారు. రైతుల కోసం వైఎస్సార్ రైతు భరోసా, పీఎం కిసాన్‌తో పాటు, ఉచిత పంటల బీమాను అమలు చేసి రైతులను ప్రకృతి వైపరీత్యాల సమయంలో ఆదుకున్నారు.

– మారెడ్డి సుబ్బారెడ్డి, వైఎస్సార్ సీపీ రైతు విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు

సాగర సమరానికి సై

విస్తారంగా విస్తరించి ఉన్న సాగరతీరంపై తమిళ మత్స్యకారుల కన్నుపడింది. అపార మత్స్య సంపదకు నెలవుగా ఉన్న మన తీరప్రాంతాలకు సోనా బోట్లతో అక్రమంగా జొరబడుతూ విలువైన మత్స్య సంపదను దోచుకుపోతున్నారు. యథేచ్ఛగా దాడులకు తెగబడి వలలు, పడవలను ధ్వంసం చేస్తున్నారు. తీరంలో నిద్రలేని రాత్రులు గడుపుతూ వస్తున్న గంగపుత్రుల కష్టాలను రాష్ట్ర ప్రభుత్వం గుర్తించింది. అద్దెకు సోనాబోటును అందుబాటులోకి తెచ్చింది. మత్స్య, మెరైన్ శాఖ అధికారులు, మత్స్యకారులు ప్రత్యేక వ్యూహంతో తమిళ దొంగలను ఢీ కొట్టనున్నారు. ఒంగోలు డెస్క్


జువ్వలదిన్నె హార్బర్‌లో ఉంచిన గస్తీబోటు(ఫైల్)

- తమిళ దొంగల ఆగడాలకు చెక్
- ఎన్నో ఏళ్లుగా సంద్రంలో కడలూరు బోట్ల హల్‌చల్
- విలువైన మత్స్య సంపద దోపిడీ
- దాడులు చేయడంతో పాటు వలలు, బోట్లు ధ్వంసం
- గంగపుత్రుల కష్టాలు పట్టించుకోని గత ప్రభుత్వాలు
- కడలూరు బోట్లను అడ్డుకునేందుకు ప్రత్యేక వ్యూహం
- అద్దెకు బోటు ఏర్పాటు, పర్యవేక్షించనున్న మత్స్య, మెరైన్ శాఖలు
- సోనా బోట్లకు చెక్ పెట్టిన వైఎస్సార్ సీపీ ప్రభుత్వం

తమిళనాడు కడలూరు ప్రాంతం నుంచి జిల్లాలోని కొత్తపట్నం తీరం వరకు సుమారు 150 నాటికల్ మైళ్ల దూరం ఉంది. ఈ మధ్యలో ఆంధ్ర సముద్ర తీరానికి సంబంధించి తిరుపతి జిల్లాలోని వాకాడు ప్రాంతంలో గోవిందరావు పట్టపుపాలెం, నెల్లూరు జిల్లా కోవూరు ప్రాంతంలోని మైపాడు, కావలి సమీపంలోని ఇస్కపల్లి పట్టపుపాలెం, రామాయపట్నం, చాకిచర్ల పట్టపుపాలెం, జిల్లాలోని ఊళ్లపాలెం పంచాయతీ దేవలం పల్లెపాలెం, బేసిన్ పల్లెపాలెం, బావివద్ద పాలెం, పాకల పంచాయతీలోని పోతయ్య గారి పట్టపుపాలెం, చెల్లెమ్మగారి పట్టపుపాలెం, పల్లెపాలెం, టంగుటూరు మండలం తాళ్లపాలెం, కొత్తపట్నం మండలంలో మడనూరు, కొత్తపట్నం పట్టపుపాలెంలు ఉన్నాయి. నిబంధనల ప్రకారం సోనాబోట్లు సముద్రతీరానికి 8 నాటికల్ మైళ్ల దూరం అవతల మాత్రమే చేపల వేట సాగించాలి. తీరానికి దగ్గరలో చేపల వేట సాగిస్తే చట్టరీత్యా నేరం. అవేమీ పట్టించుకోకుండా తీర ప్రాంతం సమీపానికి వచ్చి వేటసాగిస్తున్నారు. విలువైన మత్స్య సంపదను దోచుకుపోవడమే కాకుండా లక్షలు విలువజేసే వలలు, పడవలను ధ్వంసం చేస్తున్నారు. అంతేకాదు మన మత్స్యకారులపై దాడులకు తెగబడుతున్నారు. ఆర్థికంగా నష్టపోతూ నిలదొక్కుకోలేక అవస్థలు పడుతున్నారు. ఇటీవల కాలంలో వాతావరణ పరిస్థితులతో సముద్రంలో చేపల వేట సక్రమంగా సాగటం లేదు. దీనికి తోడు సోనాబోట్ల కారణంగా చేపలు సక్రమంగా లభ్యం కావడం లేదని మత్స్యకారులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

స్పందించిన ప్రభుత్వం

కడలూరు సోనాబోట్లను అడ్డుకోవాలని మత్స్యకారులు గత ప్రభుత్వాలను వేడుకున్నా ఎటువంటి ప్రయోజనం లేకపోయింది. వైఎస్సార్ సీపీ ప్రభుత్వం స్పందించింది. మత్స్యశాఖాధికారులు, మెరైన్ పోలీసులు, మత్స్యకారులు సంయుక్తంగా రెండు మూడు సార్లు కడలూరు బోట్లను అడ్డుకునే ప్రయత్నం చేశారు. కానీ ప్రతిసారి చిన్నబోట్లతో అడ్డుకుంటుంటే వారు పారిపోయే ప్రయత్నం చేస్తున్నారు. దీంతో అధికారులు, మత్స్యకారులు జిల్లా ప్రజాప్రతినిధుల సహకారంతో సమస్యను ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లారు. దీనిపై స్పందించిన ముఖ్యమంత్రి జగన్ సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. దీంతో అధికారులు మొదట అద్దెకు బోటును తీసుకుని వచ్చి తరువాత నూతన బోటు కొందామని నిర్ణయించారు.

ఆగడాలకు చెక్ ఇలా..

ప్రభుత్వం నుంచి వచ్చిన ఆదేశాల మేరకు సోనాబోటును 2 నెలల కాలపరిమితికి అద్దెకు తీసుకున్నారు. తమిళనాడు తీరానికి దగ్గరలో నెల్లూరు జిల్లా అల్లూరు మండలం జువ్వలదిన్నె హార్బర్‌లో దీనిని ఉంచారు. తమిళదొంగల ఆగడాలను అడ్డుకునేందుకు ప్రత్యేక వ్యూహాన్ని రచించారు. మత్స్యశాఖ ఏడీఈ పర్యవేక్షణలో మత్స్యశాఖ ఇన్‌స్పెక్టర్, 7 గురు సిబ్బంది, మెరైన్ ఎస్సై, ఆరుగురు సిబ్బందిని నియమించారు. దీంతో కడలూరు బోట్లు రాష్ట్ర తీరంలోకి రాకుండా జాగ్రత్త చర్యలు చేపట్టారు. అడపాదడపా కడలూరు బోట్లు కళ్లుగప్పి వస్తున్న వాటిపై మరింత నిఘా ఉంచి కడలూరు బోట్లను సరిహద్దుల్లోనే అడ్డుకునేలా చర్యలు చేపట్టారు.


సముద్రంలో హల్‌చల్ చేస్తున్న సోనాబోట్లు (ఫైల్)

అద్దెకు సోనాబోటు..



కడలూరు సోనాబోట్లను అడ్డుకోవటానికి ప్రభుత్వం అద్దె పద్ధతిపై బోటు ఏర్పాటు చేసింది. బోటు ఏర్పాటు చేసిన తరువాత కడలూరు బోట్ల తాకిడి తగ్గింది. అడపాదడపా వస్తున్నాయని మత్స్యకారులు చెబుతున్నారు. మరిన్ని కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటాం.

– చంద్రశేఖరరెడ్డి, జిల్లా మత్స్యశాఖ అధికారి

తాకిడి తగ్గింది



సోనాబోట్ల కారణంగా లక్షలాది రూపాయల వలలు, మత్స్య సంపద నష్టపోయాం. ఒక్కోసారి వేటకు వెళితే ఖర్చులకు కూడా రాక నష్టపోయేవాళ్లం. ప్రస్తుతం గస్తీ బోటు ఏర్పాటు చేయడంతో సోనాబోట్ల తాకిడి బాగా తగ్గింది. ప్రభుత్వానికి కృతజ్ఞతలు.

– ప్రళయకావేరి రోశయ్య, పోతయ్యగారి పట్టపుపాలెం, పాకల

లైంగిక దాడికి పాల్పడిన యువకుడు అరెస్టు

మార్కాపురం రూరల్: మండలంలోని రాయవరంలో మద్యం మత్తులో వృద్ధురాలిపై లైంగిక దాడికి పాల్పడిన దేవుండ్ల కమల్నాథ్‌ను అరెస్టు చేసినట్లు మార్కాపురం సీఐ ఆవుల వెంకటేశ్వర్లు తెలిపారు. మార్కాపురం రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ తెలిపిన వివరాలు ప్రకారం.. గత నెల 29వ తేదీన రాత్రి మద్యం మత్తులో వృద్ధురాలిపై లైంగిక దాడి చేసిన ఘటన వెలుగులోనికి వచ్చింది. మార్కాపురం డీఎస్పీ రాఘవరెడ్డి ఆధ్వర్యంలో బృందాలను ఏర్పాటు చేసి గాలిస్తుండగా రాయవరం సమీపంలో అదుపులోనికి తీసుకుని అరెస్టు చేసి కోర్టులో హాజరుపరిచినట్లు రూరల్ ఎస్సై వెంకటేశ్వరనాయక్ పేర్కొన్నారు.

నేడు మంత్రి ఆదిమూలపు సురేష్ పర్యటన

యర్రగొండపాలెం: రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ సోమవారం విస్తృతంగా పర్యటిస్తారని ఆయన కార్యాలయం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ఉదయం 9 గంటల వరకు మార్కాపురం నూతన సంవత్సర వేడుకల్లో భాగంగా ప్రజలకు అందుబాటులో ఉంటారు. ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఒంగోలులో జిల్లా ప్రజలకు అందుబాటులో ఉంటారని, సాయంత్రం 5.30 గంటలకు యర్రగొండపాలెంలోని రాజీవ్ గెస్ట్ హౌస్ జరిగే నూతన సంవత్సర కేక్ కటింగ్‌లో పాల్గొంటారని ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

పాత జీపులు దగ్ధం

ఒంగోలు సబర్బన్: పాత రిమ్స్‌లోని మూలన పడేసిన మూడు జీపులు దగ్ధమయ్యాయి. పలు ప్రభుత్వ విభాగాలకు చెందిన పాత జీపులు చెడిపోవటంతో పక్కన పడేశారు. చెట్లు, చెత్తా, చెదారంలో ఉండటంతో ఎవరో సిగరెట్ తాగి పడేసి ఉండటంతో మంటలు చెలరేగి ఉంటుందని భావిస్తున్నారు. ప్రమాదంలో మూడు పాత జీపులు దగ్ధమయ్యాయి. ఒంగోలు అగ్నిమాపక శాఖ అధికారులు రంగంలోకి దిగి మంటలను అదుపు చేశారు. పక్కన ఉన్న పాత మైనింగ్ కార్యాలయం, ఒంగోలు డివిజన్ సహకార శాఖ కార్యాలయాలకు మంటలు పాకకుండా అదుపు చేశారు.

పోలీస్ స్పందన రద్దు

ఒంగోలు సబర్బన్: జిల్లా పోలీస్ కార్యాలయంలో సోమవారం నిర్వహించే స్పందన కార్యక్రమాన్ని రద్దు చేసినట్లు ఎస్పీ కార్యాలయ వర్గాలు తెలిపాయి. సోమవారం జనవరి ఒకటో తేదీ కావడంతో నూతన సంవత్సర కార్యక్రమాలను పురస్కరించుకొని రద్దు చేశారు. జిల్లాలోని ప్రజలు ఈ సమాచారాన్ని తెలుసుకోవాలని కోరారు.


పిల్లల్లో సృజనాత్మకత పెంచేందుకే బాలోత్సవం

ఒంగోలు అర్బన్: పిల్లల్లో సృజనాత్మక శక్తి, ప్రశ్నించే తత్వంతో పాటు సమాన భావనలను పెంపొందించేందుకు బాలోత్సవాలు ఎంతో ఉపకరిస్తాయని అమరావతి బాలోత్సవ కార్యదర్శి యువీ రామరాజు అన్నారు. ఎన్‌జీఓ హోంలో బాలోత్సవం నిర్వహణ కోసం ఆహ్వాన సంఘ సమావేశం ఆదివారం నిర్వహించారు. కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ ఇప్పటికే రాష్ట్రంలో 15 ప్రాంతాల్లో బాలోత్సవాలు నిర్వహించినట్లు తెలిపారు. కార్యక్రమానికి అనుహ్యమైన స్పందన లభించిందన్నారు. ఒంగోలు బాలోత్సవాలు కూడా అదే స్ఫూర్తితో నిర్వహించేందుకు చర్యలు తీసుకున్నామన్నారు. అందుకోసం ఆహ్వాన సంఘం కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. సంఘం గౌరవ అధ్యక్షుడు పాటిబండ్ల ఆనందరావు, అధ్యక్షుడు పి.ప్రకాష్‌బాబు, ప్రధాన కార్యదర్శి కె. సుబ్రహ్మణ్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ కొమ్మోజీ శ్రీనివాసరావు, జాయింట్ సెక్రటరీ బాలకోటయ్య, కోశాధికారి రవిలతో పాటు సలహాదారులు, ఉపాధ్యక్షులతో కలిపి 45 మందితో ఆహ్వాన కమిటీని ఏర్పాటు చేశారు. బాలోత్సవంలో 22 అంశాల్లో విద్యార్థులకు పోటీలు నిర్వహిస్తామన్నారు. కార్యక్రమంలో పొన్నూరు శ్రీనివాసరావు, గోపల్ రెడ్డి, కొండలు, శేషయ్య, భాస్కర్, తిరుపతయ్య, ప్రసాద్, జయప్రకాష్, వినోద్‌బాబు, వెంకటేశ్వరరెడ్డి, నాగేశ్వరరావు, మస్తాన్‌రావు, వెంకట్రావు, వీరాంజనేయులు, వీరారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న అమరావతి బాలోత్సవ కార్యదర్శి రామరాజు


వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వం రైతుల పక్షపాతి

కొమరోలు: రైతుల పక్షపాతిగా వైఎస్ఆర్‌సీపీ ప్రభుత్వం నిలుస్తుందని రాష్ట్ర ప్రధాన వ్యవసాయశాఖ సలహాదారుడు ఐ.తిరుపాల్‌రెడ్డి కొనియాడారు. మండలంలోని ఇడమకల్లులో పంటల పరిశీలన, రైతులతో ముఖాముఖి కార్యక్రమంలో భాగంగా ఆదివారం ఇడమకల్లు గ్రామంలో పర్యటించారు. ఇడమకల్లులో పలు రకాల పంటలను పరిశీలించి రైతులకు సూచనలు, సలహాలు అందచేశారు. ఇడమకల్లు ఆర్‌బీకేలో రైతులతో ముఖాముఖి నిర్వహించారు. రైతులకు ఎలాంటి సమస్యలున్నా రైతు భరోసా కేంద్రాలలో సలహాలు, సూచనలు ఇస్తారన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా కేవలం రైతుల కోసమే కోట్ల రూపాయల ప్రభుత్వ ధనాన్ని వెచ్చించి రైతు భరోసా కేంద్రాలను గ్రామాల్లో నెలకొల్పి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రైతుల పక్షపాతిగా ఉన్నారన్నారు. ప్రభుత్వం రైతుల కోసం ఎన్నో పథకాలను ప్రవేశపెట్టిందని వినియోగించుకోవాలన్నారు. ఆర్‌బీకేల్లో ఉచిత ట్రాక్టర్లను సన్నకారు రైతులకు అందుబాటులో ఉంచిందని, పేర్లను నమోదు చేసుకుని ట్రాక్టర్లను పొలాల్లో దుక్కి దున్నడానికి ఉపయోగించుకోవచ్చన్నారు. అనంతరం తిరుపాల్‌రెడ్డికి రైతులు సన్మానించారు. ఎంపీపీ కామూరి అమూల్య, ముక్తాపురం సర్పంచ్ రమణరెడ్డి, తాటిచెర్ల ఎంపీటీసీ కామూరి శ్రీనివాసులరెడ్డి, వైఎస్ఆర్ కడప జిల్లా వ్యవసాయశాఖ చైర్మన్ ఓబుల కొండారెడ్డి, ప్రకాశం జిల్లా జేడీఏ శ్రీనివాసులు, గిద్దలూరు ఏడీఏ బాలాజీనాయక్, వ్యవసాయశాఖాధికారిణి రాజశ్రీ పాల్గొన్నారు.


కంది పంటను పరిశీలిస్తున్న వ్యవసాయశాఖ సలహాదారుడు తిరుపాల్‌రెడ్డి

మత్స్యకారులు ఆర్థికంగా ఎదగాలి

కె.పల్లెపాలెం(కొత్తపట్నం): మత్స్యకారులు ఆర్థికంగా ఎదగడానికి రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అనేక పథకాలు అమలు చేసి లబ్ధిదారులకు చేరేలా చర్యలు చేపట్టినట్లు ఫిషరీస్ డైరెక్టర్ ఆఫ్ ఇండియా శ్రీనివాసరావు పేర్కొన్నారు. స్థానిక తుఫాన్ షెల్టర్‌లో ఆదివారం ఫ్రీ–సాగర్ పరిక్రమ, సంతృప్తత, కిసాన్ క్రెడిట్ కార్డ్ మార్గదర్శకాలపై మత్స్యకారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. శ్రీనివాసరావు మాట్లాడుతూ.. రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు ఎందుకు వర్తించలేదో తెలుసుకుని మత్స్యకారులకు వివరిస్తున్నామన్నారు. జీవనోపాధి మెరుగుపరుచుకుని అభివృద్ధి చెందాలని సూచించారు. కేసీసీ ద్వారా ఇన్పుట్ పరికరాలు కొనుగోలు చేసేందుకు ఈ కార్డులో ప్రభుత్వం రూ.2 లక్షలు ఇస్తుందని కేసీసీ కార్డును వినియోగించుకోవాలని సూచించారు. కేసీసీ లోన్ తీసుకున్న లబ్ధిదారుడు 4 శాతం మాత్రమే వడ్డీ చెల్లించాల్సి ఉంటుందన్నారు. మత్స్యకారులు మాట్లాడుతూ.. సబ్సిడీ 40 శాతం ఇస్తున్నారని దానిని 60 శాతానికి పెంచాలని కోరారు. చెన్నై బోట్లు తమ ప్రాంతానికి వచ్చి మత్స్య సంపద కొల్లగొడుతున్నాయని అదుపు చేయాలని కోరారు. నేషనల్ ఫిషరీష్ డెవలప్‌మెంట్ బోర్డు అధికారి దేపా సుమన్, సీఐఎఫ్ఎన్‌ఈటీ నుంచి బాస్కర్, దీపక్ నిషాంత్ నిషిత్, మత్స్యశాఖ జేడీ ఆవుల చంద్రశేఖర్‌రెడ్డి, ఏడీ ఉషాకిరణ్, మూడు జిల్లాల మత్స్య కార్మిక సంఘం అధ్యక్షుడు గొల్లపోతు నాగార్జున, మెరైన్ ఏఎస్సై నూర్‌ఖాన్, ఎఫ్‌డీవో ఆశా గ్రామ మత్స్య సహాయకులు కృష్ణ, సాగర్ మిత్రలు పాల్గొన్నారు.


సమస్యలపై అర్జీ ఇస్తున్న మత్స్యకారులు